# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

## అందచేసిన బోయిని కొండ స్వామి



**ప్రజాగొంతుక బచ్చన్నపేట మండలం**

బచ్చన్నపేట మండలం,సల్వాపూర్ గ్రామంలో అనారోగ్యా కారణాలతో కూరాకుల రాజు కన్నుమూశారు .వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు అదేవిధంగా తన వంతు సహాయంగా బోయిని కొండ స్వామి 3000/- రూపాయలు ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో కిసరి కృష్ణ నడిగొట్టు జహింగర్ కుక్కల ఐయాలయ్య పబ్బోజు హరి సబుసు వెంకటేష్ వల్లూరి కిష్టయ్య కిసరి పెద్దనర్సయ్య తదితరులు పాల్గొన్నారు

# కాలనీ వాసుల చీకటి తీర్చలని

## కలెక్టర్ కు వినతి పత్రం...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



ఓదెల గ్రామంలో 9వ వార్డులో (2) కరెంటు పోలు వేసి కాలనీ వాసుల చీకటి తీర్చలని విన్నపం ఓదెల గ్రామ గ్రామపంచాయతీ సర్పంచ్ పాలకవర్గం , కార్యదర్శికి, ఎంపీడీఓ , ఎంపీఓ అధికారులకు ఎన్నో సార్లు గత 20 సంవత్సరాలు నుండి దరఖాస్తులు ఇస్తున్నాం, కరెంటు ఏఈ , అధికారులు . (10) సార్లు వచ్చి వెయిస్తాం కరెంటుపోట్లు, అంటున్నారు. ఇంతవరకు, అధికారులు వచ్చి స్పందించడం లేదు. చిమ్మ చికటి పాములు, తెళ్ళు సంచరిస్తున్నాయి. కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, అదికారుల చుట్టుతిరిగి విసిగి చెంది

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ కు వినతి పత్రం అందజేశామని కావున మా వాడలో తోందరగా ఒక డ్యామెజ్ పోల్, తాటికొండ శంకరయ్య ఇంటి దగ్గర, నాగవెల్ళి సంతోష్ ఇంటిదగ్గర కొత్తపోల్ వేసి, స్ట్రీట్ లైట్స్ వేసి కాలనీవాసుల సమస్య పరిష్కరించాలని కోరినట్లు తాటికొండ కృష్ణ మా చారి తెలిపినారు.

# రామాలయం నిర్మాణానికి ఆర్థిక సహాయం

## అందించిన యం.డి యాకుబ్ పాషా

### జనగామ జిల్లాలో వెల్లి విరిసిన మత సామరస్యం

**ప్రజాగొంతుక న్యూస్/జనగామ రూరల్:**



నర్మెట్ట మండలం కన్నెబోయిన గూడెం గ్రామంలో నిర్మిస్తున్న రామాలయం గుడికి జనగామ హమ్ సాత్ ఫౌండేషన్ ఛైర్మన్ యం.డి యాకుబ్ పాషా 25 బస్తాల సిమెంట్ ను అందించి మత సామరస్యాన్ని చాటారు.మహమ్మద్ యాకుబ్ పాషా తన ఆర్థిక సహాయాన్ని జనగామలో గుడి నిర్మాణ కమిటీ సభ్యులకు అందించారు.అనంతరం కన్నెబోయిన గూడెం మాజీ సర్పంచ్ కంతి రాజలింగం జనగామ హైదరాబాద్ రోడ్డులో ఉన్నటువంటి దర్గా అభివృద్ధి గురించి 5000 రూపాయలు మహమ్మద్ యాకుబ్ పాషా కి అందించారు.మత సామరస్యాన్ని చూసి అక్కడ ఉన్న వారందరూ చాలా ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం మహమ్మద్ యాకుబ్ పాషా మాట్లాడుతూ రామాలయం నిర్మాణంలో నేను పాలు పంచుకోవడం నాకు చాలా ఆనందంగా ఉన్నదని అలాగే నా మిత్రుడు రాజలింగం దర్గా అభివృద్ధి గురించి ఐదు వేల రూపాయలు నాకు అందించడం అభినందనీయమని శతాబ్దాల కాలం నుండి ఈ భారత దేశంలో హిందువులు,ముస్లింలు,క్రైస్తవులు సిక్కులు అన్ని కులాల వారు ఒకరినొకరు గౌరవించుకుంటూ ఒకరినొకరు సహకరించుకుంటూ,కుల మతాలకు అతీతంగా ఒకరికొకరు పండుగలకు శుభాకాంక్షలు తెలుపుకుంటూ భారతదేశంలో అందరూ కలిసిమెలిసి ఉంటారని ఇది మన భారతదేశ గొప్పతనం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీస ర్పంచ్ కంతి రాజలింగం,మామిండ్ల జయరాములు,ఉచ్చంతల రాజయ్య,పొనబోయిన మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర మఠం అభివృద్దే మా లక్ష్యం.

### తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందజేత



**ప్రజా గొంతుక డెస్క్**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో వడ్డెర మఠానికి చెందిన ఐదు ఎకరాల భూమి అన్యాక్రాంతం అయిందని తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎత్తరి గణేష్ సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్ లో వినతి పత్రాన్ని అందజేశారు. కొలనుపాక గ్రామంలో వడ్డెర కులానికి చెందిన వడ్డెర మఠం నక్క నారాయణ గుడి సర్వేనెంబర్ 86, 87లో 5 ఎకరాల భూమి మా వడ్డెర కులానికి చెందినది.పూర్వం రాజుల కాలం నుండి 10 వ శతాబ్దం మఠాలు దేవాలయాలకు అనుబంధంగా ఉండేవి మఠాలలో ఆచార్యులు విద్యార్థులకు విద్యాబోధన చేస్తుండేవారు మఠాలన్నీ విద్యా కేంద్రాలే కాకుండా సాంస్కృతిక కేంద్రాలుగా ఉండి ప్రజా సమస్యను పరిష్కరిస్తూ ఉండేవి మా వడ్డెర కులస్తులు నిత్యం నక్క నారాయణ గుడిని పూజించేవారు ప్రస్తుతం వడ్డెర మట్టం మరియు నక్క నారాయణ గుడి సంబంధించిన భూమి అన్యాక్రాంతమైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాం తెలంగాణ రాష్ట్రంలో మా వడ్డెర కులానికి చెందిన ఏకైక వడ్డెర మట్టం నక్క నారాయణ గుడి మా కులదైవం అయినటువంటి వడ్డెర కులానికి చెందిన వడ్డెర మఠం నక్క నారాయణ గుడి యొక్క భూమిని కాపాడి తిరిగి వడ్డెర మఠానికి ఇచ్చి భూమి వడ్డెర కులానికి చెందెల న్యాయం చేయాలని గుడి నిర్మాణ అభివృద్ధి చేయాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వల్లెపు నరసింహులు,ఓర్సు నరసయ్య,వల్లభ పరశురాములు, ఒర్సు పెద్ద నరసయ్య,వల్లెపు బాబు,వల్లెపు ఎల్లయ్య, శివరాత్రి మల్లేష్, వల్లెపు బూరు మల్లయ్య, పల్లపు సాయిలు, ఓర్సు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.